లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 3 : ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న 3వ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు సూచించారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య తదితర శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో సివిల్ కేసులు 6,482, క్రైం కేసులు 7,668 ఉన్నాయని, వీటిని చాలా వరకు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి సబిత, న్యాయమూర్తులు శ్రీనిధి, మౌనిక, మమతారెడ్డి, అదనపు ఎస్పీ రామేశ్వర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

విజేతలకు బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ బాలస్వామి

లింగాల, ఆగస్టు 3 : క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి అన్నారు. శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లింగాల, బల్మూర్, కొల్లాపూర్ మండలాల్లోని 8పాఠశాలలకు చెందిన 105మంది బాలికలకు అండర్-14, అండర్-16 విభాగంలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

అండర్-14 విభాగంలో విజేతలు వీరే..

60మీటర్లు పరుగు పందెంలో జోత్స్న ప్రథమ బహుమతి (జెడ్పీహెచ్ఎస్ కొండనాగుల), శ్రీవాణి ద్వితీయ (కేజీబీవీ లింగాల), లాంగ్ జంప్‌లో బోనేశ్వరి (కేజీబీవీ బల్మూర్), శ్రీవాణి (జెడ్పీహెచ్ఎస్ అంబట్‌పల్లి), షాట్‌పుట్ విభాగంలో జోత్స్న ప్రథమ (జెడ్పీహెచ్ఎస్ కొండనాగుల), వైష్ణవి ద్వితీయ (కేజీబీవీ బల్మూర్)

అండర్-16 విభాగంలో విజేతలు..

షాట్‌పుట్ విభాగంలో సరిత ప్రథమ బహుమతి (జెడ్పీపీహెచ్ఎస్ లింగాల), సంజన (కేజీబీవీ బల్మూర్)లాంగ్ జంప్‌లో నిఖిత ప్రథమ బహుమతి (జెడ్పీహెచ్ఎస్, లింగాల), సునీత ద్వితీయ (కేజీబీవీ, లింగాల), 200 మీటర్ పరుగు పందెంలో దివ్య ప్రథమ (చెంచుగుడెం), నిఖిత ద్వితీయ (జెడ్పీహెచ్ఎస్ కొండనాగుల), 100 మీటర్ల పరుగుపందెంలో నందిని ప్రథమ (జెడ్పీహెచ్ఎస్ బల్మూర్), స్వప్న ద్వితీయ బహుమతి నార్లాపూర్ గెలుపొందారు. ఈ నెల 27,28,29 తేదీల్లో అనంతపూర్ జిల్లాలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఏరియా టీం లీడర్ రాధ తెలిపారు.

పారశుద్ధ్య సమస్యలు రానీయొద్దు

అమ్రాబాద్‌లో మాట్లాడుతున్న అధికారులు

అమ్రాబాద్, ఆగస్టు 3 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనంపై ఎంపీడీవో మోహన్‌లాల్, మండల ప్రత్యేకాధికారి స్వామి ఆధ్వర్యంలో శనివారం మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో రఘు, ఎఫ్ఏ, టీఏ పాల్గొన్నారు.

రేపటి నుంచి కార్యక్రమం..

ఉప్పునుంతల, ఆగస్టు 3 : ఈ నెల 5 నుంచి 9వరకు చేపట్టే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెల్టూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ కోరారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

విజయవంతం చేయాలి..

బల్మూరు, ఆగస్టు 3 : మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీడీవో రాఘువులు కోరారు. శనివారం వారు గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.

అందరూ పాల్గొనాలి..

లింగాల, ఆగస్టు 3 : 'స్వచ్ఛదనం-పచ్చదనాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5నుంచి 9వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఆగస్టు 3 : స్వచ్ఛదనం-పచ్చదనంపై మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం ఎంపీడీవో లక్ష్మణ్‌నాయక్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

కేఎల్ఐ కాల్వలో పడి మహిళ మృతి

బిజినేపల్లి, ఆగస్టు 3 : కేఎల్ఐ కాల్వలో పడి మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని వట్టెం శివారులో చోటుచేసుకున్నది. పోలీసులు కథనం ప్రకారం.. మండలంలోని వెల్గొండకు చెందిన నీలమ్మ(50) ఈనెల ఒకటో తేదీన వ్యవసాయ పొలం వద్ద పని చేయడానికి వెళ్లి కేఎల్ఐ కాల్వలో పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. శనివారం చుట్టుపక్కల పొలాల వారికి మృతదేహం కన్పించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతురాలి కుమారుడు శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమ్ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'స్వచ్ఛదనం -పచ్చదనం'పై ప్రత్యేక శ్రద్ధ

- పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదు
- అలసత్వం వహిస్తే చర్యలు
- కలెక్టర్ సంతోష్

అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 3 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ సంతోష్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 5నుంచి 9వ తేదీ వరకు చేపట్టనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళా సంఘాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అన్నివర్గాల ప్రజలు పెద్దమొత్తంలో పాల్గొనేలా చూడాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛతతోపాటు పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 5న ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. వ్యర్థాలను రోడ్లపై పారబోయకుండా చెత్తను వేరుచేయడంపై దృష్టి సారించాలన్నారు. అన్నిగృహాల నుంచి వేరు చేయబడిన వ్యర్థ్యాలను సేకరించడం, కంపోస్ట్ ఉత్పత్తి ఇప్పటికే జారీచేసిన మార్గ దర్శకాల ప్రకారం జరగాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రసంగం, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రపర్చడం, చెత్త వల్నరబుల్ పాయింట్స్‌పై దృష్టి సారించి ఏరియా వారీగా శుభ్రం చేయాలన్నారు. సంబంధిత బృందాలు ప్రతిరోజూ వారి కార్యకలాపాలను చేపట్టాలని, స్వచ్ఛదనం - పచ్చదనం సమర్ధవంతంగా అమలు చేసేలా చూడాలన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి..

ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపాదికన పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి సీసీఎల్ఏ నవీన్ మిట్టల్‌తో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఆర్డీవోలు, తాసీల్దార్లు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

- వీసీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 3 : ప్రభుత్వం విధించిన గడువులోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం వారు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ముందుగా రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ..న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించేందుకు నిర్ణయించామన్నారు. మూడు నెలల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి, ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీసీలో కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ సీతారామారావు, డీపీవో కృష్ణ, కలెక్టరేట్ తాసీల్దార్ కార్తీక్‌కుమార్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం

క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అమ్రాబాద్, ఆగస్టు 3 : మండలంలోని మన్ననూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శనివారం బహుమతులను అందజేశారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

మాజీ ఉప సర్పంచ్‌కు పరామర్శ

వెల్దండ, ఆగస్టు 3 : మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్‌ను మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకుడు పుట్టా రాంరెడ్డి, ప్రసాద్ శనివారం పరామర్శించారు. నిరంజన్ కంటికి శాస్త్ర చికిత్స జరగడంతో పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, జంగయ్య, తిర్మల్‌రావు, ఆనంద్ ఉన్నారు.

వృద్ధుడి మృతదేహం లభ్యం

వెల్దండ, ఆగస్టు 3 : మండలంలోని రాచూర్ శివారులో మహ్మద్ నిరంజన్(67) మృతదేహం లభ్యమైంది. పట్టణంలోని బలరాంనగర్‌కు చెందిన నిరంజన్ కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడు. గత నెల 25న ఇంట్లో నుంచి వెళ్లిపోగా, ఆయన కుమారుడు అన్వర్ కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మృతదేహం రాచూర్ సమీపంలో లభ్యంకాగా, కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

రేవంత్‌రెడ్డి కొడంగల్‌కే ముఖ్యమంత్రా?

మాట్లాడుతున్న కుమార్‌మాదిగ

కొల్లాపూర్, ఆగస్టు 3 : రాష్ట్ర వ్యాప్తంగా రైతులను మోసం చేసి రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌కు రూ.4,370కోట్లను మంజూరు చేశారని బీఆర్ఎస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కుమార్‌మాదిగ ఆరోపించారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబంధు నిధులు విడుదల చేయకుండా రుణమాఫీ మాయలో రైతులను నెట్టారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు మహేశ్, వినయ్, రాజు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

అసైన్‌మెంట్ పట్టాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

తాడూరు, ఆగస్టు 3 : రైతులకు ఇచ్చిన అసైన్‌మెంట్ పట్టాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న డిమాండ్ చేశారు. మండలంలోని గుంతకోడూరులో అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం దళితులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 20మంది దళితులకు అసైన్‌మెంట్ పట్టా సర్టిఫికెట్ 1998లో ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రికార్డులో ఎక్కించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే నమోదు చేయాలని కోరారు. లేదంటే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పరశురాములు, సైదులు, శ్యామ్, రామకృష్ణ, బంగారయ్య, నర్సింహా, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పారిశుధ్యం పట్టదా?

కోడేరు, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మురుగు నిల్వ ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి నరసింహ అన్నారు. శనివారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణ దోమలకు నిలయంగా మారటంతో విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశముందన్నారు. అలాగే బీసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, జ్యోతిరావుపూలే బాలికల పాఠశాల ఆవరణలో సెప్టిక్ ట్యాంక్‌లు నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నదన్నారు. వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, రాములు, వెంకటయ్య, పర్వతాలు, చంద్రశేఖర్, రాజు, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

అచ్చంపేట రూరల్ : మాట్లాడుతున్న సీడీపీవో దమయంతి

అచ్చంపేట రూరల్, ఆగస్టు 3 : తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని సీడీపీవో దమయంతి అన్నారు. మండలంలోని సిద్ధాపూర్, హాజీపూర్‌లో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందన్నారు, అలాగే ఆరు నెలల వరకు తల్లిపాటు తాగించడం ఎంతో అవసరమన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనిత, స్వర్ణలత, రాజేంద్ర, టీచర్లు విమలమ్మ, ఆండాలమ్మ, లక్ష్మి, కౌసల్య, లింగమ్మ పాల్గొన్నారు.

తల్లిపాలపై అవగాహన..

అచ్చంపేట టౌన్, ఆగస్టు 3 : తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని ఏసీడీపీవో కమల అన్నారు. పట్టణంలోని 12, 16వ అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో గర్భిణుల ఇంటికి వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, ఆగస్టు 3 : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రయోజనాలను సూపర్‌వైజర్లు సునీత, సువర్ణ వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లీలావతి, సుమతమ్మ, మంజుల, దీవెనమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

బిజినేపల్లి, ఆగస్టు 3 : శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని జిల్లా టీకాల అధికారి రవికుమార్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మంగనూరులో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా చిన్నారులకు టీకాలు వేస్తుందన్నారు. అనంతరం గర్భిణులు,బాలింతలగుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, కృష్ణమోహన్, శశికళ, బాలామణి, యాదగిరి, జ్యోతి, మమత, సుగుణ ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, ఆగస్టు 3 : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీమతమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని పోతెపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు.

వంగూరులో..

వంగూరు, ఆగస్టు 3 : చిన్నారులకు తల్లిపాలు ముద్దని అంగన్వాడీ టీచర్ శారదమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని వెంకటాపూర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

అమ్రాబాద్ వంకేశ్వరం గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న సూపర్‌వైజర్ సునీత

వెల్దండ : మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శ్రీమతమ్మ

చారకొండలో..

చారకొండ, ఆగస్టు 3 : మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. మండలంలోని రామచంద్రాపురం, అగ్రహారంతండాలో శనివారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రశీదున్నీసాబేగం, అంగన్వాడీటీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ఊర్కొండలో

ఊర్కొండ, ఆగస్టు 3 : మండలంలోని బొమ్మరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కరుణమ్మ, ఏఎన్ఎం పద్మ, మంజుల, లక్ష్మి, సింధు, ఆశవర్కర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఏసీ డీపీవో జయలలిత, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, సాయిలీల, అంజనమ్మ, ఖాజాబీ తదితరులు ఉన్నారు.

మల్లన్న సేవలో నారా భువనేశ్వరి

మల్లన్నను దర్శించుకున్న నారా భువనేశ్వరి

శ్రీశైలం, ఆగస్టు 3 : శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను ఏపీ సీఎం సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్నారు. శనివారం ఆలయ ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న ఆమెకు ఈవో పెద్దిరాజుతోపాటు ఏఈవోలు హరిదాస్, శ్రీనివాసరావు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసుకొని మొక్కులు చెల్లించారు. నార భువనేశ్వరితోపాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సతీమణి శైలజ ఉన్నారు.

నేడు తీజ్ పండుగపై సమావేశం

అచ్చంపేట, ఆగస్టు 3 : పట్టణంలోని గిరిజన భవనంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు తీజ్ పండుగ నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేసినట్లు గిరిజన సంఘం అధ్యక్షుడు లచ్చునాయక్, ప్రధాన కార్యదర్శి ధగ్నానాయక్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన సేవా సంఘం, ఉద్యోగ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 3 : అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా, అంబేద్కర్ సెంటర్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు 18వ రకు ఆన్‌లైన్‌లో అడ్మిషన్ పొందాలన్నారు. ఇంటర్ లేదా ఏదైనా రెండేండ్ల డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు డిగ్రీ దరఖాస్తుకు అర్హులని, వివరాలకు 7382929779 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

కల్వకుర్తి, ఆగస్టు 3 : పట్టణంలోని లయన్స్‌క్లబ్ భవనంలో ఆదివారం ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ సభ్యుడు గణేశ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం కొనసాగుతుందని అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం

తిమ్మాజిపేట, ఆగస్టు 3 : ఎస్సీ వర్గీకరణపై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మాదిగ, ఉపకులాల 60ఏండ్ల కల నెరవేరిందన్నారు. ఏబీసీడీ వర్గీకరణతో మాదిగలతోపాటు ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఉద్యమానికి నేతృత్వం వహించిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకర్లతో సమావేశం

అచ్చంపేట రూరల్, ఆగస్టు 3 : రుణమాఫీ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంట రుణాలను అందించాలని మండల వ్యవసాయాధికారి కృష్ణయ్య బ్యాంకర్లను కోరారు. శనివారం సంగమేశ్వర గ్రామీణ వికాస్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రమేశ్‌యాదవ్, ఫీల్డ్ ఆఫీసర్ సురేశ్‌లతో మాట్లాడారు. సందేహాలున్న రైతులు సమస్యలను కార్యాలయంలో కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతుబీమా కోసం ఈ నెల 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్లీడర్‌కు సన్మానం

అచ్చంపేట టౌన్, ఆగస్టు 3 : పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు గంజి సుధాకర్‌ను సంఘం సభ్యులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిశోర్, సత్యనారాయణ, మల్లికార్జున్, రమేశ్, సైదులు, శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరు మార్చొద్దు

అమ్రాబాద్, ఆగస్టు 3 : తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును మార్చరాదని మండల ఆర్యవైశ్య నాయకులు అన్నారు. శనివారం మండలంలోని మన్ననూర్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగు భాష కోసం 40రోజులు దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు పేరును విశ్వవిద్యాలమయానికి తొలగించవద్దని తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసే భవనాలు, కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ